నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

వరంగల్ హనుమకొండ

గురువారం 2 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 2, 2023

WARANGAL HANUMAKONDA

పేజీలు PAGES : 16



కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మాజీ డీసీసీబీ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి

7లో

# టికెట్ ఇవ్వకుంటే సింగిల్‌గా పోటీ చేస్తా

- కాంగ్రెస్ అధిష్టానం ఇప్పటికైనా పునరాలోచించాలి
- టికెట్లు, ఇందిరమ్మ ఇళ్లు, యూనివర్సిటీ భూములు అమ్ముకున్న వ్యక్తి నాయిని
- పార్టీలో ఉండి మోసం చేసేవారి కోసమే నేను బరిలో ఉంటున్నా..
- సింహం గుర్తుతో ఇండిపెండెంట్‌గా ఎన్నికల్లోకి.. డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి

*'40 ఏళ్ల నుంచి పార్టీ కోసం కష్టపడుతూ ప్రజల మధ్య ఉంటున్న నాకు టికెట్ ఇవ్వకుండా ఇందిరమ్మ ఇళ్లు, యూనివర్సిటీ భూములు, స్థానిక ఎన్నికల్లో టికెట్లు అమ్ముకున్న దొంగ, పదవి పేరుతో దోచుకుంటున్న నాయిని రాజేందర్‌రెడ్డికి పశ్చిమ టికెట్ ఇచ్చి కాంగ్రెస్ అధిష్టానం నన్ను మోసం చేసింది. పార్టీలో ఉండి ద్రోహం చేసే వాళ్లకు టికెట్ ఇవ్వవద్దు. ఇప్పటికైనా అధిష్టానం పునరాలోచించి నాకు టికెట్ ఇవ్వాలి. లేకపోతే ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తా'నని డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అధిష్టానానికి అల్టిమేటం జారీచేశారు. హనుమకొండలో బుధవారం ఆయన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతూ పార్టీలో ఉంటూ మోసం చేసేవారి కోసమే నేను బరిలో ఉంటున్నట్లు స్పష్టం చేశారు.*

*'ఉన్నత ఉద్యోగాన్ని వదిలి బీజేపీలో చేరిన.. పదకొండేళ్లుగా పార్టీ బలోపేతం కోసం ఎంతో కష్టపడ్డ.. సర్వేల ఆధారంగా టికెట్ ఇస్తామని చెప్పి పార్టీ జాతీయ నాయకులు నన్ను మోసం చేసిన్రు. సర్వేలన్నీ నాకే అనుకూలంగా వచ్చాయని చెప్పి ఇప్పుడు పొమ్మనలేక పొగ బెట్టిన్రు..' అంటూ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేశ్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ టికెట్ రాకపోవడంతో మనస్తాపం చెందిన ఆయన బుధవారం బీజేపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒక ఎజెండా.. మ్యానిఫెస్టో లేని పార్టీ బీజేపీ అని, సిద్ధాంతం పేరుతో యువత భవిష్యత్‌ను నాశనం చేస్తున్నదని మండిపడ్డారు.*

- హనుమకొండ, నవంబర్ 1

- పొమ్మనలేక పొగబెట్టారు..ప్రశ్నించే గొంతులను నొక్కుతున్నరు
- విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేశ్‌రెడ్డి మండిపాటు
- పార్టీ బలోపేతానికి కృషి చేస్తే.. నమ్మించి మోసం చేశారని ఆవేదన
- బీజేపీకి రాజీనామా.. త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని వెల్లడి

*ఎజెండా.. మ్యానిఫెస్టో లేని పార్టీ బీజేపీ.. సిద్ధాంతం పేరుతో యువత భవిష్యత్‌ను నాశనం చేస్తున్నరు*

# మ్యానిఫెస్టో లేకుండా ఏముఖంతో పోతరు?



హనుమకొండ హరిత కాకతీయ హోటల్‌లో విలేకరులతో మాట్లాడుతున్న ఏనుగుల రాకేశ్‌రెడ్డి

రాజీనామా అనంతరం ఎమ్మెల్సీ కడియం శ్రీహరితో మాట్లాడుతున్న ఏనుగుల రాకేశ్ రెడ్డి

## నిబద్ధత ఉన్న వ్యక్తి రాకేశ్

ఆయన లాంటి యంగ్ డైనమిక్ లీడర్లు పార్టీలకు అవసరం : ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

ఏనుగుల రాకేశ్‌రెడ్డిని కలిసి బీఆర్‌ఎస్‌లోకి రావాలని ఆహ్వానం

కడియం నా వద్దకు రావడం గొప్ప విషయం : రాకేశ్

2



## బీఆర్‌ఎస్‌లో ముమ్మరంగా చేరికలు

కార్యకర్తలందరికీ సముచిత స్థానం : మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానం

బీఆర్‌ఎస్ గెలుపునకు కృషి చేయాలని పిలుపు

రాయపర్తి ముఖ్య కార్యకర్తలతో సమావేశం

12



పాలకుర్తి : బీఆర్‌ఎస్‌లో చేరిన పాలకుర్తి పెద్ద తండా వాసులతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



ఐఎన్‌టీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకయ్యకు పార్టీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే నరేందర్

## కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

- రౌడీలు గుండాలు వస్తున్నారు.. ప్రజలు ఆలోచించి ఓటు వేయండి
- నియోజకవర్గాన్ని గొప్పగా అభివృద్ధి చేశా : ఎమ్మెల్యే నన్నపునేని
- ఐఎన్‌టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకయ్య బీఆర్‌ఎస్‌లో చేరిక
- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే

3

## తూర్పులో పోలింగ్ కేంద్రాల పెంపు

- 215 నుంచి 230కి చేరిక
- ప్రతి పోలింగ్ కేంద్రంలో 1,500 లోపు ఓటర్లు
- మహిళలు, దివ్యాంగులు, యువతకు ప్రత్యేక పోలింగ్ స్టేషన్లు
- పదిహేడు సెక్టార్ల గుర్తింపు... సెక్టోరల్ ఆఫీసర్ల నియామకం
- 51 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకమైనవిగా గుర్తింపు
- నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్స్... రెండు వీడియో సర్వైలెన్స్ టీమ్‌లు

2